# సింగరేణి క్రీడాపతాకం ఎగురవేయాలి

• జీఎం లలిత్‌కుమార్



కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: క్రీడాపోటీల్లో ప్రతిభ కనబర్చి కోలిండియా స్థాయి పోటీల్లో సింగరేణి క్రీడాపతాకాన్ని ఎగురవేయాలని ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్ కోరారు. మంగళవారం స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి స్థాయి బాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు ముఖ్యం కాదని క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె.స్వామి, సీఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి, ఎస్వోటూ జీఎం రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, అధికారులు వసంత్ కుమార్, వీరారెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్స్ రమేశ్, జాన్ వెస్లీ, నరేందర్ రెడ్డి, అశోక్, పాషా, శ్రీనివాస్, కోఆర్డినేటర్ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### విద్యార్థినికి ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న దాతలు

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాలకు చెందిన తల్లిదండ్రులు లేని విద్యార్థి వెంగళ హర్షిత చదువు కోసం దాతలు ఆర్థికసాయం అందిస్తున్నారు. మండలంలోని రైస్‌మిల్లుల్లో గుమస్తాగా విధులు నిర్వహిస్తున్న పలువురు రూ.22,500, ఇతర దాతలు రూ.1.50లక్షలు, సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్‌కుమార్ రూ.5వేలు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గుమస్తాలు పురం హరికిషన్, తొడుపునూరి సురేశ్, బుర్ర సురేశ్‌గౌడ్, వినయ్‌కుమార్, పెగడ కిషన్, శ్యామ్, భగవాన్, శ్రీధర్‌గౌడ్, ప్రసాద్, బుర్ర శంకర్‌గౌడ్, మాతంగి రాయమల్లు, వేగోళం శంకర్‌గౌడ్, వడ్నాల రమేశ్, దొడ్డ దేవేందర్‌పటేల్, గోలి శ్రీనివాస్, నికేష్, వెంగల శ్రీనివాస్ నేత పాల్గొన్నారు.

### మైదంబండకు బస్సు నడిపించాలి



మంత్రికి విన్నవిస్తున్న స్థానికులు

ముత్తారం: మండలంలోని మైదంబండకు గోదావరిఖని ఆర్టీసీ బస్సు నడిపించాలని హైదరాబాద్‌లో మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందచేశారు. స్పందించిన మంత్రి ఆర్టీసీ బస్సు నడిచేలా చర్యలు తీసుకోవాలని డీఎంతో ఫోన్‌లో సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు మైదంబండకు బస్సు నడిపించడానికి చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డీఎం తెలిపినట్లు యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బియ్యని శివకుమార్ తెలిపారు. నాయకులు బూడిద శ్రీనివాస్, బియ్యని రాజాబాబు, మహేందర్, రాజేందర్, రాము ఉన్నారు.

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎలిగేడు: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమకారుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తమను ప్రభుత్వం గుర్తించకపోవడం సరికాదన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటిస్థలంతోపాటు రూ.25వేల ఇవ్వడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటాగా రెండు శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమర యోధులుగా గుర్తించి సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

### కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శైలజారాణి

రామగిరి: గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఎంపీడీవో శైలజారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, పచ్చదనం పెంపునకు నాటిన మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ బాగుండాలని, పన్నుల వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీవో ఉమేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శృతి, కార్యదర్శులు పాల్గొన్నారు.

**పార్టీలో సముచిత స్థానం కల్పించండి**

గోదావరిఖని: నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ కోసం శ్రమించిన తనకు సముచిత స్థానం కల్పించాలని పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్ కోరారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్‌ను హైదరాబాద్‌లో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పార్టీ అభివృద్ధికి శాయశక్తులా పనిచేశానని, తన శ్రమను గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డులో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడిగా ఆరెపల్లి చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిషనర్ వెంకటేశ్‌ను కలిసి విన్నతిపత్రం అందించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. రామగుండం, కరీంనగర్ కార్పొరేషన్ తరహాలో పెద్దపల్లి మున్సిపల్ కార్మికులతో ఒకపూట పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటస్వామి, సురేశ్, సాగర్, అన్వేష్, సతీశ్, పద్మ, రాజయ్య, శంకర్, కొండయ్య, లక్ష్మి, భూమయ్య పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీకి నివాళి



నివాళి అర్పిస్తున్న సునీల్‌రెడ్డి

మంథని: మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్దన్ వర్ధంతి మంగళవారం మంథనిలో నిర్వహించారు. రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి హాజరై జనార్దన్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మంథని బీఆర్‌ఎస్ నాయకులు జనార్దన్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మంథని సంఘం అధ్యక్షుడు మందల సత్యనారాయణరెడ్డి, నాయకులు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాసిరెడ్డి రాజిరెడ్డి, లంబు ప్రభాకర్‌రెడ్డి, శీలం దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యం



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: దేశంలోని యువతను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్‌సీసీ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీలో మంగళవారం ఎన్‌సీసీ సబ్ యూనిట్ ఏర్పాటు చేసే కార్యక్రమంలో 9వ బెటాలియన్ కమాండ్ ఆఫీసర్ కల్నల్ డేనియల్ లోట్నస్, సుబేదార్ మేజర్ సాగర్‌సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి పాల్గొన్నారు. ఎన్‌సీసీలో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులను ఎంపిక చేసి కేడెట్‌గా చేర్చుకుంటారన్నారు. వీరికి చిన్న చిన్న ఆయుధాలు, డ్రిల్‌లో ప్రాథమిక శిక్షణ ఇవ్వనున్నట్లు మేజర్ సాగర్‌సింగ్ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ నీతూరెడ్డి, సతీశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లాస్థాయి మహాసభలకు తరలిరావాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: సీపీఎం జిల్లాస్థాయి 3వ మహాసభలు ఈనెల 23, 24వ తేదీల్లో ఎన్టీపీసీ జ్యోతినగర్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. పెద్దపల్లిలో మంగళవారం సీపీఎం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా సీపీఎం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన జ్యోతినగర్‌లో నిర్వహించే మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకులు తరలిరావాలని కోరారు. నాయకులు రవీందర్, అశోక్, ప్రశాంత్, శ్రావణ్, సందీప్, వినయ్ పాల్గొన్నారు.

## 25న దేవునిపల్లి జాతరకు వేలం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా టెంకాయ, లడ్డు ప్రసాదం, పుట్నాలు పేలాల అమ్మకం కోసం 25న ఆలయం ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఈవో ముద్దసాని శంకరయ్య తెలిపారు. ఆసక్తిగల వారు రూ.100 చెల్లించి దరఖాస్తు ఫారం పొంది వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. టెంకాయల విక్రయం కోసం రూ.50వేలు, లడ్డు, పులిహోర ప్రసాదం కోసం రూ.50వేలు, పేలాలు, పుట్నాల అమ్మకం కోసం రూ.10వేలు డిపాజిట్‌గా చెల్లించాలని, పూర్తి వివరాలకు ఆలయంలో సంప్రదించాలన్నారు.

## నేడు న్యాయవిజ్ఞాన సదస్సు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధానన్యాయమూర్తి హేమంత్‌కుమార్ తెలిపారు. నిట్టూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9గంటలకు సదస్సు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఓదెల: మండలంలోని కనగర్తిలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కనగర్తి నుంచి హరిపురం వరకు రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే రూ.3కోట్లు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో ఓదెల, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని నాయకులు తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పొత్కపల్లి విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజన్న, నాయకులు చింతిరెడ్డి విజేందర్‌రెడ్డి, రెడ్డి రజనీకాంత్, కసిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఉడిగె సదయ్య, మాజీ ఉపసర్పంచు తీర్థాల వీరన్న, యాదవసంఘం నాయకులు అమ్ముల బిక్షపతి పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్‌లో మంగళవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గుర్తించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్దనున్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో 200మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని పూర్తి వివరాలను సేకరించారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరోంచ మండలంలోని వడ్డం గ్రామానికి చెందిన ఎర్కిచేతల రాజమల్లు పోశంగా అధికారులు తెలిపారు. మహారాష్ట్ర నుంచి రైలుమార్గం ద్వారా మద్యం తీసుకొచ్చి చుట్టుపక్కల ప్రాంతాల వారికి విక్రయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సదరు వ్యక్తిని రామగుండం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

**ఉపాధిహామీ పనులపై గ్రామసభ**

రామగిరి: మండలంలోని ఆదివారంపేటలో మంగళవారం ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఆదివారంపేట గ్రామ పంచాయతీల్లో 2025–26లో చేపట్టనున్న ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రామసభ నిర్వహించి పనులను గుర్తించారు. ఎంపీడీవో శైలజారాణి, ఎంపీవో ఉమేశ్, ఏపీవో లక్ష్మణ్, టీఏ సుప్రియ, కార్యదర్శి వేణుగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**• ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈగా శ్రీనివాస్**

ఓదెల: మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈగా అప్పాని శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఏఈగా పనిచేసిన సంధ్య ఎలిగేడుకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఏఈఈ మాట్లాడుతూ మండలంలో మంచినీటి సమస్య లేకుండా చూస్తానన్నారు.

**• నిందితులను కఠినంగా శిక్షించాలి**

యైటింక్లయిన్‌కాలనీ: కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

**• కేవీపీఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తా**

మంథని: అట్టడుగువర్గాల అభ్యున్నతికి కేవీపీఎస్ సంఘం నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్‌కుమార్ అన్నారు. మంథనిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని లింగయ్య కేవీపీఎస్‌లో చేరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్, నాయకులు బావు రవి, ఇరుగురాల ప్రసాద్, నల్లి లక్ష్మణ్ ఉన్నారు.

**• మేలురకం విత్తనాలతో అధిక దిగుబడి**

పెద్దపల్లిరూరల్: నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి సాధ్యమని వ్యవసాయ శాఖ జోనల్ మేనేజర్ శివకోటేశ్వర్‌రావు అన్నారు. నిమ్మనపల్లిలో మంగళవారం నిర్వహించిన క్షేత్రస్థాయి ప్రదర్శనలో అయన పాల్గొన్నారు. నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కలమద్దికుంట, ధ్దపల్లి, చందపల్లి తదితర గ్రామాల రైతులు హాజరయ్యారు. సర్కార్ బోల్‌గార్డ్ విత్తనాలతో పత్తి దిగుబడి గణనీయంగా సాధించవచ్చని పేర్కొన్నారు. సందీప్, శంకర్‌రావు, వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

**• ఈతచెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు**

కమాన్‌పూర్: మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఏగోలపు నర్సయ్యగౌడ్ ఈత చెట్టుపై నుంచి కిందపడడంతో గాయాలయ్యాయి. నర్సయ్య సోమవారం సాయంత్రం ఊరు శివారులోని ఈతవనంలోకి వెళ్లి చెట్టు ఎక్కుతుండగా నిచ్చెన జారిపోవడంతో కిందపడిపోయాడు. చీకటి కావడంతో చెట్లపొదల్లో పడిపోయిన నర్సయ్య మంగళవారం ఉదయం వరకు అక్కడే ఉన్నాడు. ఉదయం అరుపులు విన్న వారు అక్కడికి చేరుకుని నర్సయ్యను గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. నర్సయ్యకు ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందించాలని గౌడ సంఘం అధ్యక్షుడు బైరి అంజయ్యగౌడ్ కోరారు.

**• శేఖర్‌రావుకు ట్రస్మా సభ్యుల మద్దతు**

సుల్తానాబాద్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆశావహులు యాదగిరి శేఖర్‌రావుకు ట్రస్మా మద్దతు ఉంటుందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, బుచ్చిరెడ్డి అన్నారు. యాదగిరి శేఖర్‌రావు మంగళవారం పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు రాగా పాఠశాలలో ఉపాధ్యాయులు చేరుకొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021, జూన్ లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. ట్రస్మా సలహాదారులు ఆర్వీ రమణారావు, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లంకి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, సెక్రటరీ బుచ్చిరెడ్డి, ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, సంజీవరెడ్డి, ఓదెలు, మోహన్‌రాజ్, శైలజ, శోభారాణి పాల్గొన్నారు.

**• ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా కీర్తన**

ముత్తారం: ముత్తారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా సీహెచ్ కీర్తన మంగళవారం విధుల్లో చేరారు. కొత్తగా నియామకమైన కీర్తన నియామక పత్రాన్ని ఎంపీడీవో సురేశ్‌కు అందించారు.

**• రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి**

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎలిగేడు మండలం కట్టకిందిపల్లెకు చెందిన రవీందర్‌రెడ్డి((35) మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రవీందర్‌రెడ్డి తన బైక్‌పై పని నిమిత్తం కరీంనగర్ వెళ్లి తిరిగి వస్తుండగా కాట్నపల్లి వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు.

**• ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. పీఆర్‌సీ అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి కోరారు.

**నల్లబ్యాడ్జీలతో నిరసన**

ధర్మారం: ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్మారం మండలం పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తపస్ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు అంజయ్య, రాజేందర్‌రెడ్డి, మల్లయ్య, దశరథరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట–వదుకాపూర్ వెళ్లే దారిలో సామునుయ్యి దాటిన తర్వాత బీసీ శ్మశాన వాటిక క్రాసింగ్ వద్ద రోడ్డుకి ఇరువైపులా పిచ్చిచెట్లు ఏపుగా పెరిగాయి. ఎదురుఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చేసరికి కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పలు ప్రమాదాలు తృటిలో తప్పుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డు కిరువైపుల చెట్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

## సింగరేణి డెలిగేట్స్ ట్రైనింగ్‌కు కోట రవీందర్‌రెడ్డి ఎంపిక



కోట రవీందర్‌రెడ్డి

రామగిరి: సింగరేణిలోని డెలిగేట్స్ ట్రైనింగ్‌కు ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డిని జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ ఎంపిక చేశారు. గెలిచిన యూనియన్ల ఏరియా ప్రతినిధులకు సింగరేణి సంస్థలో సేఫ్టీ, అడ్మినిస్ట్రేషన్ మరియు వివిధ అంశాలకు సంబంధించిన ట్రైనింగ్‌ను యాజమాన్యం హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేశారు. ఈ ట్రైనింగ్‌కు సింగరేణికి సంబంధించిన ఆరు ఏరియాల్లోని వైస్ ప్రెసిడెంట్లకు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్‌ను ట్రైనింగ్‌కు ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ ట్రైనింగ్‌కు ఎంపిక చేసిన జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్, సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ధర్మపురికి కోట రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం పోలీసు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై ఏసీపీ నర్సింహులు అవగాహన కల్పించారు. సీఐ అనిల్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నేవో పవన్ తదితరులు ఉన్నారు.

## కొమురంభీం జయంతి



పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్‌లో నివాళి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో మంగళవారం నాయకుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురంభీం జయంతి నిర్వహించారు. ఆదివాసీల అణచివేతను ఎదిరించి నిజాంరాజులపై పోరాడిన యోధుడని గుర్తు చేసుకున్నారు. కొమురంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు శ్రీనివాస్, మల్లయ్య, నారాయణ, తిరుపతి, రాజయ్య, మధునయ్య, రాజేశం, సదానందం, సాయి, శ్రీధర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎలిగేడులో..**

ఎలిగేడు: మండల కేంద్రంలో తెలంగాణ సమర యోధుల ఆధ్వర్యంలో కొమురంభీం జయంతి మంగళవారం నిర్వహించారు. తెలంగాణ సమర యోధుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బింగి రాజు, మండల అధ్యక్షుడు కవ్వంపల్లి రాము, నాయకులు వినోద్, రవి, సతీశ్, శ్రీనివాస్, సంజీవ్, నరేశ్, సంతోష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## రైల్వే కాంట్రాక్టు కార్మికుల సంబురాలు



మిఠాయి తినిపిస్తున్న కార్మికులు

రామగుండం: రైల్వే కాంట్రాక్టు కార్మికులు మంగళవారం రాత్రి స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే మల్టిపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కన్నూరి సతీశ్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లింపు సంతోషకరమన్నారు. వేతన సవరణ కోసం తమ యూనియన్ పాటుపడుతుందని తెలిపారు. బోనస్ చెల్లింపు కోసం కృషి చేసిన రైల్వే డీఎంఈ శ్రీనివాస్, ఏడీఎంఈ మల్లికార్జున్, సీడబ్ల్యూఎస్ పాపారావుకు ధన్యవాదాలు తెలిపారు.

## జనగామలో బోర్‌వెల్స్ ఏర్పాటు

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆదేశాలతో కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో రెండు బోర్‌వెల్స్ వేశారు. నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సింగరేణికి సూచించారు. కాగా మంగళవారం బోర్‌వెల్ వేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలోని కామాక్షి అమ్మవారి టెంపుల్ వద్ద మరో బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. స్పందించి గ్రామంలో బోర్‌వెల్ వేయించిన ఆర్జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సున్నాల అశోక్, చిప్పకుర్తి మహేశ్, కంది మురళి, విరబోయిన ప్రశాంత్, బద్రి వెంకటేశ్ పాల్గొన్నారు.

## నవంబర్ 5న చైతన్య సాహితీసభ

గోదావరిఖని: స్థానిక సిద్ధార్థ హైస్కూల్‌లో నవంబర్ 5న చైతన్య సాహితీ సభ నిర్వహించనున్నట్లు చేతన సాహితీ సాంస్కృతిక సమాఖ్య నిర్వాహకులు వల్లావజ్జుల విజయానంద్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాహిత్య సెమినార్‌లో ఈప్రాంత సాహితీవేత్తలు, కళాకారులు, తెలంగాణవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సాహితీవేత్త దాశరథి, కవి గుర్రం జాషువా శతజయంతి సందర్భంగా చైతన్య సాహితీ సభ నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఆలయ ఫౌండేషన్ అధ్యక్షులు ఐత శివకుమార్, కడమల్ల శ్రీహరి, హరి రామకృష్ణ, మేకల శ్యాం, రవి, రాజన్న, ప్రశాంత్, కుమార్, రవి పాల్గొన్నారు.

## ఈజీఎస్ గ్రామసభలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. బ్రాహ్మణపల్లి, నిట్టూరు గ్రామాల్లో మంగళవారం గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. గురువారం మారేడుగొండ, చీకురాయి గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయని ఏపీవో రమేశ్‌బాబు తెలిపారు.

**అంగన్‌వాడీకి సామగ్రి పంపిణీ**

ఓదెల: మండలంలోని హరిపురం అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్, ట్యూబ్‌లైటు, కార్పెట్ ఇతర సామగ్రిని గ్రామ ప్రత్యేక అధికారి సునీత మంగళవారం పంపిణీ చేశారు. కార్యదర్శి సుంక భాస్కర్, ఏపీవో రమేశ్, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.